
www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు






## జలగం శేఖర్ సేవలు వెలకట్టలేనివి



తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్)-సెప్టెంబర్ 08:

సమాజాన్ని జాగృతం చేయడంలో జర్నలిస్టు జలగం శేఖర్ సేవలు వెలకట్టలేనివని ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు దూలం శ్రీనివాస్, టీ యూ డబ్ల్యూజే రాష్ట్ర నాయకులు తీగల కృష్ణారెడ్డి అన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు జలగం శేఖర్ అకాల మృతికి సంతాపంగా ఆదివారం డివిజన్ కేంద్రంలోని అమరుల స్తూపం ఎదుట డివిజన్ పరిధిలోని జర్నలిస్టులు ఘన నివాళులు అర్పించారు. మీడియాలో శేఖర్

మిగతా 2లో..

## తీజ్ కన్నుల పండుగగా ఉత్సవాలు

- గిరిజన సంప్రదాయాలతో మొలకల పండుగ..
- పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్) -చారకొండ వెంకటేష్ సెప్టెంబర్ 8:

గిరిజనుల సంప్రదాయాలతో ఘనంగా తీజ్ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించుకోవడం జరిగింది. అచ్చంపేట నియోజకవర్గంలోని లింగాల పట్టణ కేంద్రంలో పెద్ద ఎత్తున మహిళలు, యువతులు, యువకులు, అందరూ కలిసి గిరిజనులు సాంప్రదాయ వేషాధారణలో గిరిజన కుల దైవానికి ప్రత్యేక పూజలు చేసి ఘనంగా నిర్వహించారు. జగదంబ మాతకు తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మేకలను అమ్మవారికి బలి చేసి అందరూ కలిసి సంపత్తి భోజనాలు చేశారు. మహిళలు, యువతులు సాంప్రదాయం నృత్యాలు చేసి తమ భక్తిని చాటుకున్నారు. బంజారా, లంబాడీ సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పే

మిగతా 2లో..





## సెప్టెంబర్ 19నుంచి మాదిగల మేలుకొలుపు యాత్ర

- రెండు తెలుగు రాష్ట్రాలలో వర్గీకరణ చేపట్టి విద్యా ఉద్యోగ రంగాలలో వెంటనే రిజర్వేషన్ అమలు చేయాలి..
- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి

2లో..







# కన్నుల పండుగగా తీజ్ ఉత్సవాలు..

(మొదటిపేజీ తరువాయి..)

పండుగలలో అతి ముఖ్యమైనది తీజ్ పండుగ అని గిరిజనుల పెద్దలు అంటున్నారు. తీజ్ అనగా గోదుమ మొలకలు అని... అర్థం అంటున్నారు. ఈ పండుగను పెళ్ళి కాని అమ్మాయిలు శ్రావణ మాసంలో భక్తి శ్రద్ధలతో తొమ్మిది రోజులు అత్యంత వైభవంగా జరుపుకుంటారు. ఈ తీజ్ ఉత్సవాలకు ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తధానంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ.. లింగాల పట్టణ బంజార సభ్యులందరికీ తీజ్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. నియమా ఇష్టాలతో ఆధ్యాత్మిక గురువైన  జగదాంబ మాత సేవలాల్ మహారాజ్ నా ఆశీర్వాదంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తు తరాలకు తమ తీజ్ పండగ ప్రాముఖ్యతను తెలపడానికే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. పండుగ ముఖ్య ఉద్దేశ్యం తరతరాల నుండి వస్తున్న బంజారా సంస్కృతి సాంప్రదాయాలను రక్షించడం ఆ రోజు తాండ నాయకుని ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తూ తాండ నాయక్ ఇతర తాండ పెద్దలను గౌరవించడం అని తెలియజేశారు. తాండలో వర్షాలు బాగా కురిసి ప్రతి తాండ ప్రకృతి పచ్చదనంతో కళకళలాడుతూ ఎప్పుడు పచ్చగా ఉండాలన్నారు. పెళ్ళి కాని అమ్మాయిలకు చక్కటి భర్త దొరకాలని అన్ని కోరికలు నెరవేరాలని అమ్మాయిలు కోరుకోవడం అని తెలియజేశారు. అలాగే లింగాల మండలంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నామన్నారు. పండుగను 9రోజులు ఘనంగా జరుపుకుంటా రని తెలియజేశారు. శ్రావణ మాసంలో వచ్చే రాఖీపూర్ణిమ రోజు ప్రారంభమై గోకులాష్టమి రోజున ముగుస్తుంది అని తెలియజేశారు. పెళ్ళికాని అమ్మాయిలు అందరు పాటలు పాడుతూ, నాట్యం చేస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అని తెలిపారు. వెదురు బుట్టల్లోనే కాకుండా మోదుగు ఆకులతో గుల్లగా చేసి అందులో మట్టిని పోసి, గోదుమలని చల్లుతారు. పెళ్ళికాని ఆడ పిల్లలు ప్రతిరోజు మూడు పూటలు అందంగా ముస్తాబై వెదురు బుట్టల్లో ఉన్న గోదుమలకు నీల్లు జల్లుతారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లలు పులియాగెణో పూర్ణకుంభం తలపై పెట్టుకొని బావి నీళ్లుకాని, బోరింగ్ నీళ్ళుకాని, చెరువు నీళ్లుకాని, తీసుకు వచ్చి తీజ్‌కి పోస్తారన్నారు. ఈ కార్యక్రమం జరిగేటప్పుడు పెళ్ళికాని మగపిల్లలు తీజ్‌కి నీళ్ళ పోయ్యనివ్వకుండా ఆపి కొన్ని పొడుపు కథలు వేస్తారు. వాటికి సమాధానం చెప్పినవారికి తీజ్‌కి నీళ్ళు పొయ్యనిస్తారు. ఈ విధంగా రోజుకు మూడు పూటల పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ నీళ్ళు జల్లుతూ అగరు బత్తులతో దూపం చేస్తూ నైవేద్యం పెడుతూ ఆనందంగా ఈ పండుగను నిర్వహించుకుంటారని క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొత్త నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు పూజారి వెంకటయ్య, పట్టణ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, మండల మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, పెద్ద సంఖ్యలో బంజారాల యువతి, యువకులు, తల్లిదండ్రులు, బంజారా కులస్తులు, వందలాదిగా పాల్గొన్నారు.



## జలగం శేఖర్ సేవలు వెలకట్టలేనివి..

(మొదటిపేజీ తరువాయి..)

పాత్రను జర్నలిస్టులు గుర్తు చేసుకున్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర ఎనలేనిదని, కుటుంబ క్షేమం వదిలి సమాజ క్షేమమే లక్ష్యంగా జర్నలిస్టులు అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా జర్నలిస్టులు పనిచేస్తున్నారని, వారిని మీడియా సంస్థలు, ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో శేఖర్ తనదైన గుర్తింపు తెచ్చుకున్నాడని, అందరితో కలివిడిగా ఉండి స్నేహభావం చాటే వాడని గుర్తు చేశారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఐజియూ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు నాగపూరి అశోక్ గౌడ్,143 జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణ రాజు,ఎలక్ట్రాన్, ప్రింట్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు దేవరకొండ కృష్ణ ప్రసాద్, గజ్జల వినోద్ రెడ్డి, జర్నలిస్టులు ఎ.కృష్ణ,యాదగిరి నాయక్, సాంబశివ, భాస్కర్, జిలకర రాజు, రాంబాబు, దయాకర్, సురేందర్, అమీర్, పూర్ణచందర్, వీరాంజనేయులు, మహేష్, కిషన్, ఉపేందర్, దిలీప్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 19నుంచి మాదిగల మేలుకొలుపు యాత్ర

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ సెప్టెంబర్ 08:**

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ జిల్లాల వారీగా చేయాలనే ప్రధాన డిమాండ్‌తో ఈ నెల 19 నుంచి హైదరాబాద్ సాయి నగర్ నుంచి మాదిగల మేల్కుల్పు  యాత్ర ఉంటుందని, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. ఆదివారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో డాక్టర్ పిడమర్తి రవి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లాలో ఎస్సీ జనాభా ఎంత ఉందో వారి జనాభా దామాషా ప్రకారం ఆ జిల్లాల వారీగా రిజర్వేషన్ ఫలాలు అందాలని, ఈ ప్రతిపాదనను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిపాదించారని, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాల వారీగా వర్గీకరణ చేసే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోనూ జిల్లాల వారీగా వర్గీకరణ చేపట్టి రానున్న విద్యా ఉద్యోగ రంగాలలో వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి పిడమర్తి రవి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం నియామకాలు చేపట్టబోయే డీఎస్సీ, గ్రూప్ 1, గ్రూప్ 2 మొదలగు ప్రభుత్వ ఉద్యోగాలలో ఎస్సీ వర్గీకరణ అనుగుణంగా జనపదామాస ప్రకారం ఎవరి రిజర్వేషన్లు ఎంతనో ఆ కులానికి అంత రిజర్వేషన్లు జిల్లాల వారీగా కల్పించాలని కోరారు. సెప్టెంబరు 19న ప్రారంభమై  తెలంగాణలోని అన్ని జిల్లాలలో మేల్కొల్పు



యాత్ర జరిగి సెప్టెంబర్ 30న బోనగిరిలో ముగుస్తుందని ఉన్నారు.

### నిక్కర్సైన మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలి: ఉక్కలగడ్డ చంద్రశేఖర్, సురేందర్ సన్నీ

తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద కులమైన మాదిగలకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వకపోవడం చాలా బాధాకరమైన విషయమని ఇప్పుడు జరిగే



మంత్రివర్గ విస్తరణలో నికార్సైన మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని మాదిగ రాజకీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఒకలగడ్డ చంద్రశేఖర్, మాదిగ శక్తి రాష్ట్ర అధ్యక్షులు సురేందర్ సన్నీ డిమాండ్ చేశారు.

### పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదిగలకు ఇవ్వాలి: గజ్వేల్ మల్లికార్జున్ .

కాంగ్రెస్ పార్టీ చేయబడుతున్న రాష్ట్ర కమిటీలో పిసిసి అధ్యక్ష పదవి బీసీ కమ్యూనిటీకి ఇవ్వడం అర్చించదగ్గ విషయమని అదేవిధంగా పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్రంలో పెద్ద కులమైన మాదిగలకు ఇవ్వాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు గజ్వేల్ మల్లికార్జున్ కాంగ్రెస్ పార్టీకి విజ్ఞప్తి చేశారు.

### నామినేటెడ్ పదవుల్లో మాదిగలకు సముచిత స్థానం కల్పించాలి: మైసా ఉపేందర్

రాష్ట్రంలో మాదిగలకు నామినేట్ పదవులలో సమిచితస్థానం లభించలేదని ఇప్పుడు ఇవ్వబోయే నామినేటెడ్ పదవుల్లో మాదిగలకు జనాభా ధమాషా ప్రకారం మాదిగలకు నామినేటెడ్ పదవులలో సముచిత స్థానం కేటాయించాలని ఉద్యమ నేత పిడమర్తి రవికి కాంగ్రెస్ ప్రభుత్వంలో సముచిత స్థానం ఇవ్వాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు మైస ఉపేందర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

### మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఉద్యమ నేత పిడమర్తి రవికి  ఎమ్మెల్సీ ఇవ్వాలి: బుద్ధాల బాబురావు, కనకం వంశీ

తెలంగాణ రాష్ట్రంలో అధిక జనాభా గల మాదిగలకు మరియు ఉద్యమ నేత మాదిగ సామాజిక వర్గానికి చెందిన పిడమర్తి రవి గారికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని నేషనల్ దళిత సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బూదాల బాబురావు, తెలంగాణ దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనకం వంశీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దళిత దండు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రమళ్ళ మొగులయ్య, బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, మాదిగ యూత్ రాష్ట్ర అధ్యక్షులు నక్క మహేష్, మాదిగ జేఏసీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు జెర్రీపోతుల సాయి, నాయకులు మధుకర్ దేవరకొండ నరేష్, జోగు గణేష్, రేవంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి (సదాశివపేట్ టౌన్ ) సెప్టెంబర్ : 8

సదాశివపేట పట్టణంలోని 12వ వార్డు నందు ఉషా కిరణ్ యూత్ వారు ఏర్పాటుచేసిన వినాయక మండపానికి ముఖ్య అతిథులుగా శ్రీమతి.శ్రీ. పులిమామిడి – మమత రాజులను ఆహ్వానించడం జరిగింది. మొదటిరోజు పూజా కార్యక్రమాన్ని పులిమామిడి మమత – రాజు దంపతులు వారి కుటుంబ సభ్యులు మాధవి, మనోజ్ లతో కలిసి ఆ మహా గణపతి యొక్క పూజా కార్యక్రమాన్ని వార్డు సభ్యులందరితో కలిసి భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాదాలను అందించడం జరిగింది. తదుపరి పులిమామిడి రాజు మాట్లాడుతూ వినాయక నవరాత్రులను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో , భజన కార్యక్రమాలతో కోలాటాలతో నిర్వహించాలని సూచించారు. మండపాల దగ్గర ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకూడదని



అధికారులకు సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉషా కిరణ్ యూత్ సభ్యులు బామిని రవికుమార్, కర్చర్ల హరీష్ కుమార్ , చీలం సురేష్, రాగం అనిల్ , వేణు, వెంకట్, సతీష్, సుబ్బు, నీలి రవి కుమార్ , ప్రశాంత్ , ప్రకాష్, కృష్ణ, నీలి వెంకటేశం, నీలి శ్రీనివాస్, నవీన్ సింగ్, అంజి గౌడ్, మరియు పి. ఎం.ఆర్ యువసేన నాయకులు నల్ల సాయి కిరణ్ , ఆనంద్ , తాలల్మ రాము, అఖిల్ , ప్రవీణ్ , నరేష్ , సోమశంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.



## వినాయకుని పూజా కార్యక్రమాన్ని నిర్వహించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పులి మామిడి రాజు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి (సదాశివపేట్ టౌన్ )సెప్టెంబర్ : 8

సదాశివపేట పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో వినాయక చతుర్థిని పురస్కరించుకొని ఆ గణనాథుని పూజా కార్యక్రమాన్ని మడుపతి మహేష్ స్వామి పర్యవేక్షణలో నిర్వహించారు. పులిమామిడి రాజు మాట్లాడుతూ ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వినాయక శుభాకాంక్షలు తెలియ జేశారు. అదేవిధంగా ఈ సంవత్సరం ఆ గణనాథుడు ప్రజలందరిని చల్లగా చూడాలని, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని , పిల్లలందరికి మంచి విద్యాబుద్ధులు ప్రసాదించాలని , ప్రజలకు ఎటువంటి విఘ్నాలు కలగకూడదని ఆ విఘ్నేశ్వరున్ని ప్రార్థించానన్నారు. ఇట్టి కార్యక్రమంలో వల్లభాయ్ పటేల్, నల్ల మల్లేశం, మాణిక్యం, పరమదాసు మరియు పిఎంఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, తాలెల్మ రాము, బామిని రవి కుమార్, హరీష్, చీలం సురేష్, మాలె శ్రీనివాస్, ఆనంద్, సతీష్, అఖిల్ నరేష్, నల్ల సాయి కిరణ్ , మనోజ్ , సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## గణనాథునికి ప్రత్యేక పూజలు

### అన్న దాన వితరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ బోర్డ్ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్..

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ సెప్టెంబర్ 08:



గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కంటోన్మెంట్ ఒకటో వార్డు పరిధిలో ఏర్పాటుచేసిన, గణేష్ మండపాలను ఆదివారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మండపాలలో జరిగిన పూజల్లో ఆయన హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఓల్డ్ ఎయిర్ పోర్ట్ రోడ్ లో ని టీటీడీ సాంస్కృతిక కళాశాలలో ఏర్పాటుచేసిన వినాయకుడి మండపంతో పాటు వాయు నగర్, కంసారి బజార్, మలాని కాలనీ, బాపూజీ నగర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు.. ఆది దేవుడైన గణేశుడికి పూజలు చేయడం ద్వారా కోరిన కోరికలు నెరవేరుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్, పవన్, శ్రీనివాస్ రెడ్డి, వర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు..

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

### ఊటుకూరి యాదయ్య అనసూయ జ్ఞాపకార్థం మహా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించిన ఊటుకూరి అపర్ణ కుమార్ గౌడ్ ఊటుకూరి సంగీత దేవేందర్ గౌడ్

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:

అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని తమ తల్లిదండ్రులు ఊటుకూరి అనసూయ యాదయ్య గౌడ్ జ్ఞాపకార్థం వారి కుమారులైన ఊటుకూరి కుమార్ గౌడ్, ఊటుకూరి దేవేందర్ గౌడ్, ఆధ్వర్యంలో నాచారం నేతాజీ యూత్ క్లబ్ ఆఫీస్ వద్ద సుమారుగా 1500 మందికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ గౌడ్, దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మహా అన్నదాన కార్యక్రమం చేయడం పునర్జన్మ సుకృతమని ఈ



లోకంలో తల్లిదండ్రుల మించిన దైవం మరొకటి లేదని వారు అన్నారు. బుద్ధికి, సిద్ధికి నాథుడని, సకల విఙ్ఞాలకు అధినాయకుడని, చదువు, జ్ఞానానికి, విజయానికి ప్రతీకగా, సకల కార్యాలను నెరవేర్చే వరసిద్ధి ప్రదాత వినాయకుడని అన్నారు. వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయు ఆరోగ్యాలతో జీవించాలని, గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఊటుకూరి కృష్ణయ్య గౌడ్, దర్శన్ గౌడ్, రాజేష్ గౌడ్, చందు గౌడ్, కొత్త సాయి గౌడ్, విజయ్ చందర్ గౌడ్, గుంగూరు అశోక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## పెద్దమందడి ఎస్ఐగా యుగంధర్ రెడ్డి -నేడు బాధ్యతల స్వీకరణ.

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:

పెద్దమందడి మండలానికి నూతన ఎస్సైగా యుగంధర్ రెడ్డి నియమితులయ్యారు. 2012 బ్యాచ్ కు చెందిన ఆయన ఎక్కువ కాలం హైదరాబాద్ సిటీలో విధులు నిర్వహించారు. ఆ తర్వాత వనపర్తి పట్టణ స్టేషన్ కు బదిలీపై వచ్చి 25 నెలలు పట్టణ ఎస్సైగా విధులు నిర్వహించారు. గత ఏడాది జరిగిన సాధారణ ఎన్నికల అనంతరం సాధారణ బదిలీలలో భాగంగా ఆయనను జిల్లా పోలీసు కార్యాలయంలోని సిసిఎస్



కు బదిలీ చేశారు. అనంతరం పెద్దమందడి పోలీసు స్టేషన్ కు బదిలీ చేయడంతో నేడు బాధ్యతలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే పెద్దమందడిలో విధులు నిర్వహించే శివకుమార్ కు అనతి కాలంలోనే బదిలీ చేసి యుగంధర్ రెడ్డి స్థానంలో నియమించినట్లు తెలిసింది.



## మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించాలి

### నియోజకవర్గంలోని పలు వినాయక మండపాలలో ప్రత్యేక పూజలు

### పలు మండపాలలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ గణేష్

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ సెప్టెంబర్ 08:

విగ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకోని కంటోన్మెంట్ లోని వివిధ గణేష్ మండపాల వద్ద జరిగిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని తానే స్వయంగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ... భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని, పండుగ యొక్క విశిష్టతను కాపాడుతూ భావితరాలకు మన సంస్కృతి సాంప్రదాయాలను అందించాలని నిర్వాహకులకు సూచించారు. పండుగను ఘనంగా జరుపుకోవడం కోసం రేవంత్ ప్రభుత్వం మండపాలకు ఉచిత విద్యుత్ ను ఇవ్వాలని ఆదేశించారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ముప్పిడి మధుకర్ ,బల్వంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అరుణ్ యాదవ్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నల్ల పోచమ్మ వార్షికోత్సవం

### కంటోన్మెంట్ లోని ప్రతీ సమస్యను పరిష్కరిస్తున్నాం - బోర్డు ఉపాధ్యక్షులు జన్యావుల రామకృష్ణ.

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ సెప్టెంబర్ 08:

కంటోన్మెంట్ లో నెలకొన్న సమస్యలన్నీ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని, కంటోన్మెంట్ బోర్డ్ మెంబర్ జన్యావుల రామకృష్ణ పేర్కొన్నారు. మీట్ యువర్ మెంబర్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం కంటోన్మెంట్ లోని 5వ వార్డు ప్రియా కాలనిలో పర్యటించిన రామకృష్ణ స్థానికులతో మాట్లాడుతూ.... కాలనీలోని సమస్యలను అడిగి



తెలుసుకున్నారు. అనంతరం వారితో సమావేశం అయ్యి పలు విషయాలపై మరియు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రియా కాలనిలో నెలకొన్న సమస్యలకు అతి త్వరలోనే పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. కంటోన్మెంట్ లో జరిగే అభివృద్ధికి సంబంధించిన ప్రతీ పైసా కూడా బోర్డ్ నిధులు మరియు కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వం నుండి మరిన్ని నిధులు రావడానికి కృషి చేస్తున్నానని అన్నారు.

**నల్ల పోచమ్మ తల్లిని దర్శించుకున్న రామకృష్ణ**

ఐదో వార్డు కాక గొడవలోని శ్రీ నల్లపోచమ్మ ఆలయ ఆశకుత్సవంలో బోర్డు సభ్యుల రామకృష్ణ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బయ్య, దినేష్, హరిప్రసాద్, నిఖిల్, సుమన్, బిక్షపతి, శంకర్, బాలకృష్ణ, పరుశురామ్, పూజారి హేమంత్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాలు కొనడం లేదని తయారీదారుల ఆవేదన



### చెరువులో విగ్రహాలను నిమజ్జనం చేసి నిరసన

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)సెప్టెంబర్ 08

పర్యావరణానికి మేలు చేసే మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలని అధికారులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఎంతగా అవగాహన కల్పిస్తున్నప్పటికీ స్థానికులు పిఓపి విగ్రహాల వైపే మొగ్గు చూపుతున్నారు. ఈ తరుణంలో మట్టి విగ్రహాలకు గిరాకీ తగ్గిపోయింది. పట్టణంలో మట్టి వినాయక విగ్రహాల తయారీదారుడు మురళి మట్టి వినాయకులను తయారుచేసి విక్రయాలకు ఉంచారు. ఈ విగ్రహాలను కొనుగోలు చేసేందుకు స్థానికులు ఆసక్తి చూపలేదు. రాజకీయ నాయకులు, వ్యాపారులు, కుల సంఘాల ప్రతినిధులు పిఓపి విగ్రహాల వైపే మొగ్గు చూపారు. దీంతో మురళి తయారు చేసిన మట్టి విగ్రహాలకు ఆదరణ కరువైంది. పెట్టుబడి ఖర్చులు సైతం రాకపోవడంతో చేసేదేమీ లేక తయారీదారు మురళి చేసిన మట్టి వినాయకులను స్థానిక పెద్ద చెరువులో నిమజ్జనం చేసి నిరసన తెలిపారు. తాను ఎంతో ఆశతో మట్టి విగ్రహాలను తయారు చేశానని, ఎవరు కొనక పోవడం తనను ఆవేదనకు గురిచేసిందని తయారీదారు మురళి తెలిపారు.

# హైడ్రా కూల్చివేతలు

## పెట్రోల్ పోసుకుని ఇద్దరు హల్





### కూల్చివేతలకు కాస్త బ్రేక్ ఇచ్చిన హైడ్రా అధికారులు మళ్లీ డ్యూటీ ఎక్కారు

ఫోకస్ న్యూస్ సెప్టెంబర్:08

కూల్చివేతలకు కాస్త బ్రేక్ ఇచ్చిన హైడ్రా అధికారులు మళ్లీ డ్యూటీ ఎక్కారు. సెప్టెంబర్ 08 ఆదివారం ఉదయం మాదాపూర్ సున్నం చెరువు పరిధిలోని అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఎఫ్‌టీఎల్‌లోని సర్వే నంబర్లు 12, 13, 14, 16లో కబ్జాదారులు పదుల సంఖ్యలో షెడ్లు నిర్మించి వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. దీంతో భారీ బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు. ఈ క్రమంలో ఘటనా స్థలంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పెట్రోల్ పోసుకుని ఓ ఇద్దరు వ్యక్తులు హల్ చల్ చేశారు. వెంటనే అలెర్ట్ అయిన మాదాపూర్ పోలీసులు వారిపై నీళ్ళు పోసి అదుపులోకి తీసుకున్నారు. ఇందులో ఓ మహిళ కూడా ఉన్నారు. ఇందులో మాల వేసుకున్న ఓ వ్యక్తి మీద పోలీసులు బూతు పురాణంతో రెచ్చిపోయారు. అతని బట్టలు ఊడిపోతున్నా లాక్కొని మరీ అరెస్ట్ చేశారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.



# భారీ వర్షాలతో కూలిన ఇండ్ల నష్టాల నివేదికను త్వరగా అందజేయండి

### -ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి రవి నాయక్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్

భారీ వర్షాల వల్ల జిల్లాలో కూలిపోయిన ఇళ్ళు, తదితర నష్టాల పై పూర్తిస్థాయి నివేదికను త్వరగా ఇవ్వాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి రవి నాయక్ సూచించారు. వర్షాల వల్ల జరిగిన నష్టంపై అంచనాలు వేసేందుకు ఉమ్మడి జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమితులైన ఐ. ఏ.ఎస్ అధికారి రవి నాయక్ ఆదివారం వనపర్తి జిల్లాను సందర్శించి అదనపు కలక్టర్ (రెవెన్యూ) యం. నగేష్ , ఆర్డీఓ పద్మావతితో కలక్టర్ ఛాంబర్ లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలక్టర్ జిల్లాలో జరిగిన నష్టాన్ని గూగుల్ మ్యాప్ ద్వారా వివరించారు. పూర్తి వివరాలు నివేదిక రూపంలో ఇవ్వాల్సిందిగా అదనపు కలెక్టర్ కు సూచించారు.

# విఘ్నేశ్వరుని పూజించిన కమిటీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి

(నేటి ఫోకస్ న్యూస్) మెదక్ ప్రతినిధి సిహెచ్ దయానంద రెడ్డి / సెప్టెంబర్ 8:



మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగ్సన్ పల్లి గ్రామ గల్లీ గణేష్ ని బొజ్జ గణపయ్యకు కమిటీ చైర్మన్ సిహెచ్ విష్ణువర్ధన్ రెడ్డి దంపతులు విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవన్ పంతులు విష్ణువర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యుల గోత్రనామాలు, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వదించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణపయ్యను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ శైలజ ఇంద్రసేనారెడ్డి, కమిటీ సభ్యులు సురేందర్ రెడ్డి, వాలి రమేష్, ప్రభాకర్ రెడ్డి, దీపక్ రెడ్డి, నాయిని శ్రీనివాస్ రెడ్డి, నాయిని నరేందర్ రెడ్డి, లచ్చిరెడ్డి, పార్శ శ్రీనివాస్ గుప్త, సుల్తాన్, మన్నే సుధాకర్, కుర్మ మల్లేశం, సిహెచ్ దయానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.